GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

GSTIN-NO : 36FKPSI308PIZX
Cell : 8919710365
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
epaper:tmedia.net.in YouTube
టి మీడియా ఆన్లైన్ సర్వీస్ & నూస్ ఏజెన్సీ
మీరు ఉన్న దగ్గర నుండే సేవలకోసం కాల్ చేయండి : 8500515365
➤ కేంద్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ, స్వదేశి విద్య కోసం ఇచ్చే ఆర్థిక సహాయాల దరఖాస్తులు ప్రాసెసింగ్
➤ ఎమ్మెల్సీ ఓటు, జనరల్ ఓటు సమోదు కోసం
➤ లేబర్ డిపార్ట్మెంట్ లైసెన్స్ అప్లికేషన్ ప్రాసెసింగ్
➤ కేంద్ర ప్రభుత్వ నిబంధనలతో డిజిటల్ మీడియా నిర్వహణ కోసం
➤ ప్రభుత్వ పథకాలు ఇతర కాంపిటేటివ్ పరీక్షల దరఖాస్తులు ప్రాసెసింగ్ తదితర ఆన్లైన్ సర్వీస్‌లు

సంపుటి : 6 | సంచిక : 189 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం - ఫిబ్రవరి 23-2024 | పేజీలు : 3

మరో రెండు గ్యారంటీలు

27 లేదా 29వ తేదీన ప్రారంభం

గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలకు ఏర్పాట్లు
కేబినేట్ సబ్ కమిటీతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

టి మీడియా, ఫిబ్రవరి 22, హైదరాబాద్ :

గృహ జ్యోతి, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు వెంటనే సన్నాహాలు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ లేదా 29వ తేదీన ఈ రెండు పథకాలను ప్రారంభించాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించే మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే పథకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఇప్పుడు మరో రెండు గ్యారంటీలుగా గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. ఈ రెండు పథకాల అమలుకు సంబంధించిన ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు.

ప్రజా పాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ రూ.500కు గ్యాస్ సిలిండర్ అందించాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా.. ఏజెన్సీలకు చెల్లించాలా..? అందుకు ఉన్న అడ్డంకులు, ఇబ్బందులు, సాధ్యాసాధ్యాలపై సివిల్ సప్లయిస్, ఆర్థిక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాగైనా సరే లబ్ధిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేటట్లు చూడాలని, ప్రజలకు అనువైన విధానాన్నిఅనుసరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అవసరమైతే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్చలు జరపాలని సూచించారు. ప్రభుత్వం తరపున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.అనుమానాలు అపోహలకు తావు లేకుండా గృహ జ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని సీఎం విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల్లో కార్డు నెంబర్లు, కనెక్షన్ నెంబర్ల తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయిన వారెవరైనా ఉంటే.. సవరించుకునే అవకాశమివ్వాలని సీఎం సూచించారు. విద్యుత్తు బిల్లు కలెక్షన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లన్నింటా ఈ సవరణ ప్రక్రియను చేపట్టాలని చెప్పారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలందరికీ తెలిసేలా విద్యుత్తు శాఖ తగినంత ప్రచారం కూడా చేపట్టాలన్నారు. తప్పులను సవరించుకున్నఅర్హులందరికీ తదుపరి నెల నుంచి ఈ పథకం వర్తింపజేయాలని చెప్పారు. అర్హులందరికీ ఈ పథకంలో లబ్ధి జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం స్పష్టం చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహాన్, ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రిజ్వీ, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చలో సెక్రటేరియట్

విజయవాడలో ఉద్రిక్తత

పార్టీ ఆఫీసు ముందే వైఎస్ షర్మిల

టి మీడియా, ఫిబ్రవరి 22, విజయవాడ :

మెగా డీఎస్సీ కోసం ఏపీ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చలో సెక్రటేరియట్ విజయవాడలో ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నిరసనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలను పార్టీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్ నుంచి బయటకు రాకుండా పోలీసులు నిర్బంధించారు. పార్టీ ఏపీ చీఫ్ వైఎస్ షర్మిల సహా పలువురు సీనియర్ నేతలు లోపలే ఉండిపోయారు. దీంతో పోలీసుల తీరుపై మండిపడ్డ షర్మిల.. పార్టీ ఆఫీసు ముందే బైఠాయించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులకు, పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. దీంతో ఆంధ్రరత్న భవన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. గతంలో చంద్రబాబును నిలదీశారు.. ఇప్పుడు మీరు చేస్తున్నది ఏంటి? రాష్ట్రంలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే కనీసం 7 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదంటూ గతంలో చంద్రబాబును జగన్ ప్రశ్నించారని వైఎస్ షర్మిల గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం అతిపెద్ద సమస్య నిరుద్యోగమేనని అన్నారు. అధికారంలోకి రాగానే 2.3 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల సమయంలో జగన్ హామీ ఇచ్చారని షర్మిల చెప్పారు. నాడు చంద్రబాబును అడిగిన ప్రశ్న నేడు మీకు వర్తించదా? అంటూ సీఎం జగన్ ను నిలదీశారు. ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని, ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడి చేస్తున్నారనీ.. రాష్ట్రంలో జర్నలిస్టులపై అధికార పార్టీ కార్యకర్తలు, నేతలు దాడులు చేస్తుంటే ప్రభుత్వం ఏంచేస్తోందని వైఎస్ షర్మిల నిలదీశారు. ఏపీలో ప్రత్యేక రాజ్యాంగం ఏమైనా అమలు చేస్తున్నారా? అని ప్రశ్నించారు. పోలీసులను అధికార పార్టీ బంటులలాగా వాడుకుంటూ నిరసనలను అడ్డుకోవడంపై మండిపడ్డారు. 'రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆందోళనలకు భయపడాల్సిన అవసరం ఏముంది? జాబ్ నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వానికి కనిపించడంలేదా? రాష్ట్రంలో ఇప్పటి వరకు 21 వేల మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని సర్వేలు చెబుతున్నాయి. ఈ పాపం వైసీపీ ప్రభుత్వానిదే' అంటూ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు.

తెలంగాణ పోరాటంలో
సమ్మక్క సారలమ్మల స్ఫూర్తి ఉంది

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

టీ మీడియా, ఫిబ్రవరి 22,మేడారం :

తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, ఇలవేల్పులుగా సబ్బండ వర్గాల చేత పూజలందుకుంటున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలోనూ సమ్మక్క సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి ఉన్నదని ఈ సందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు. ఒకనాడు కల్లోలిత ప్రాంతంగా నాటి సమైక్య పాలకుల ఏలుబడిలో అలజడులకు గురైన గోదావరి లోయ పరివాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి దేశవ్యాప్తంగా తల్లుల దర్శనార్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను ప్రార్థించారు

కూలిన బంగారు గని..
23 మంది మృతి

టి మీడియా, ఫిబ్రవరి 22,హైదరాబాద్ :

సెంట్రల్ వెనిజులాలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న ఓపెన్ పిట్ బంగారు గని ఆకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 23 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌ల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఆంగోస్తురా మునిసిపాలిటీలో మంగళవారం ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. బుల్లా లోకా అనే ప్రాంతంలోని గనిలో గోడ కూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు 23 మంది మృతదేహాలను వెలికి తీశామని, మరో 11 మంది గాయపడినట్లు తెలిసిందని బొలివర్ రాష్ట్ర గవర్నర్ ఏంజెల్ మార్కానో అక్కడి మీడియాకు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై వెనిజులా ప్రెసిడెంట్ నికోలస్ మదురో స్పందించారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలాల కింద ఉన్నవారిని గుర్తించి, రక్షించాలన్నారు. సివిల్ డిఫెన్స్ బృందాలను ఇప్పటికే పంపామని తెలిపారు. బొలివర్ గవర్నర్ ఏంజెల్ మార్కానోతో మాట్లాడి, సహాయక చర్యలపై ఆరా తీసినట్లు ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

బీజేపీ అధికారంలో ఉంటే...
దేశ సమైక్యతకే ప్రమాదకరం

సీపీఐ(ఎం) పాలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

టి మీడియా, ఫిబ్రవరి 22,హైదరాబాద్ :

బీజేపీ అధికారంలో ఉంటే దేశ సమైక్యతకే ప్రమాదకరమని సీపీఐ(ఎం) పాలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ఫెడరలిజం లేకుండా దేశం ఐక్యంగా ఉండబోదన్నారు. దేశాన్ని సమైక్యంగా ఉంచాలంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని గద్దెదించాలని ఆయన పిలుపునిచ్చారు. రెండురోజులపాటు జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర విస్తృత సమావేశం హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం ప్రారంభమైంది. ఆ పార్టీ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి నాయకులు పూలు వేసి నివాళు లర్పించారు. చెరుపల్లి సీతారాములు, జి నాగయ్య, పి సుదర్శన్, టి జ్యోతి, ఎండీ అబ్బాస్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. జ్యోతి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం సభలో రాఘవులు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ప్రధాన కర్తవ్యమని చెప్పారు. 370 ఎంపీలు స్థానాలు సొంతంగా, మిత్రపక్షాలతో కలిసి 400 స్థానాలు గెలుస్తామంటున్నదని వివరించారు. జమ్మూకాశ్మీర్ను విచ్ఛిన్నం చేసి ప్రత్యేక అధికారాలున్న 370 అధికరణాన్ని కేంద్రం రద్దు చేసిందన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో 370 సీట్లు లక్ష్యంగా నిర్దేశించుకుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని ఖూనీ చేసి, ఫెడరల్ వ్యవస్థను నాశనం చేసి, సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి విదేశీ వ్యవహారాలను తాకట్టు పెట్టడమే విజయ చిహ్నాలా? అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) స్వయంప్రతిపత్తిని నాశనం చేసిందని విమర్శించారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు తేవాలని భావిస్తున్నదని అన్నారు. రాష్ట్రాలు, భాషలు, మతాలు, సంస్కృతులు, ఆహారపు అలవాట్లు ఇవేవీ ఉండబోవని చెప్పారు. వార్డు నుంచి పార్లమెంటు వరకు ఒకే సారి ఎన్నికలు జరిగితే మోడీ చూసి ఓటేయాల్సి ఉంటుందన్నారు. స్థానిక రాజకీయ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోబోరని అన్నారు. ఇది నిరంకుశ, నియంతృత్వ, అధ్యక్ష తరహా పాలనకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఉండబోదని చెప్పారు. సమాఖ్య వ్యవస్థ ఉంటేనే రాష్ట్రాలకు హక్కులుంటాయని వివరించారు. అప్పుడే దేశం సమైక్యంగా ఉంటుందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు అమలైతే అధ్యక్ష తరహా పాలనకు అది ఏకవ్యక్తి పాలనకు దారితీస్తుందని అన్నారు. ఎన్నికల బాండ్లు ప్రజాస్వామ్యానికి హానికరం కార్పొరేట్ శక్తులు ప్రజాస్వామ్యాన్ని నిర్ణయించే పరిస్థితి వచ్చిందని రాఘవులు చెప్పారు. ఎన్నికల బాండ్లు ప్రజాస్వామ్యానికి హానికరమని విమర్శించారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. ఆ బాండ్ల వల్ల బీజేపీ లాభపడిందని చెప్పారు. ఇది ఎన్నికలను డబ్బుమయం చేస్తుందన్నారు. నల్లడబ్బును, హవాలా డబ్బును తెల్లడబ్బుగా మారుస్తుందని అన్నారు. ఎన్నికలను విదేశీ సంస్థలు నిర్ణయించే పరిస్థితి వస్తుందన్నారు. ఇంకోవైపు డబ్బులిచ్చిన సంస్థలు, అధికార పార్టీకి మధ్య కిడ్ ప్రోకో (నీకది నాకిది) జరుగుతుందని చెప్పారు. ఎన్నికల బాండ్ల ద్వారా రూ.16,518 కోట్లు రాజకీయ పార్టీలు తీసుకున్నాయని వివరించారు. ఇందులో బీజేపీ రూ.6,565 కోట్లు తీసుకుందని వివరించారు. ఎన్నికల బాండ్లు తీసుకోని జాతీయ పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. పన్ను బకాయిలు చెల్లించకుండా రాష్ట్రాలను మున్సిపాల్టీల స్థాయికి కేంద్రం దిగజార్చిందని విమర్శించారు.రామమందిరం ప్రారంభోత్సవం ప్రభుత్వ కార్యక్రమంగా మోడీ చేశారని అన్నారు. సర్వమత సమభావం ప్రకారం బీజేపీ ఇతర మతాల కార్యక్రమాలనూ ఇలాగే చేస్తుందా? అని ప్రశ్నించారు. దేశంలో సామాజిక న్యాయాన్ని కాపాడుకోవాలన్నారు. దళితులు, గిరిజనులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సనాతన ఆర్థిక స్వావలంబనను దెబ్బతీస్తున్న బీజేపీ ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను అందరూ ఖండించారనీ, అందులో ఏముందో చెప్పడం లేదన్నారు. కులవ్యవస్థను కాపాడేది సనాతన ధర్మమని అన్నారు. కుల వ్యవస్థ ఉంటే దేశం ముందుకుపోదని చెప్పారు. కులవ్యవస్థను, పితృస్వామిక వ్యవస్థను కాపాడేందుకే సనాతన ధర్మం ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్థిక స్వావలంబనను దెబ్బతీస్తున్నదని విమర్శించారు. ఆందోళన చేసే రైతులపై టియర్ గ్యాస్సు, నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నదని చెప్పారు. పంటలకు ఎంఎస్పీ ప్రకటిస్తే విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం సాధ్యం కాదన్నారు. అందుకే ప్రజలు, రైతుల జీవన పరిస్థితులు మెరుగుపడాలన్నా బీజేపీ ఓడిపోవాలని అన్నారు. అందుకే విశాల శక్తులను కూడగట్టేందుకు ఇండియా కూటమి ఏర్పడిందని చెప్పారు. విపక్ష పార్టీల మధ్య వైరుధ్యాలున్నా బీజేపీ ఓటమికి సహకరించుకోవాలన్నారు. ఈ నిర్ణయం అధికార పార్టీకి వణుకు పుట్టిస్తున్నదని అన్నారు. అందుకే బీహార్లో నితీశ్కు ఎర వేసిందనీ, ఏపీలో టీడీపీ-జనసేన, తెలంగాణలో బీఆర్ఎస్ ను దగ్గరవుతున్నదని చెప్పారు.

తెలంగాణకు కేంద్రం చేసిన అన్యాయం పై శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కర్నాటక ప్రభుత్వ తరహాలో బీజేపీకి వ్యతిరేకంగా రేవంత్రెడ్డి పోరాడాలని కోరారు. బీజేపీని ఒంటరిని చేయడానికి బీఆర్ఎస్ ముందుకొస్తుందా? ఆ పార్టీకి డాసోహమవుతుందా? భవిష్యత్తులో తెలుస్తుం దన్నారు. లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు వచ్చిన సీబీఐ సమాన్లు వచ్చాయనీ, అవి సమాన్లా లేక గాలమా కొద్దిరోజుల్లో స్పష్టమవుతుందని చెప్పారు. రాజకీయాలు ఎలా ఉన్న ప్రజాసమస్యలను వదిలిపెట్టద్దని సూచించారు. 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తాం: తమ్మినేని రాష్ట్రంలో రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తున్నామని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. అయితే పొత్తు ఉంటుందా? లేదా? అన్నది కాంగ్రెస్ తేల్చాలని చెప్పారు. ఆ పార్టీతో కలిసి వెళ్లేందుకు అవకాశాలున్నాయని వివరించారు. బీఆర్ఎస్ ఓటమి స్వయంకృతాపరాధమని చెప్పారు. అభివృద్ధిని చూడకుండా అహంకారం, అప్రజాస్వామిక విధానాలను చూసి ప్రజలు ఓట్లేశారని వివరించారు. కాంగ్రెస్ విజయాన్ని స్వాగతించామని చెప్పారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని అన్నారు. బీఆర్ఎస్ అవినీతిని కక్కించాల్సిందేనని అన్నారు. ఖజానా ఖాళీ అయినా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని వివరించారు. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రామమందిరం ప్రారంభోత్సవ ప్రభావం ఏ మేరకు ఉంటుందో చూడాలన్నారు. అక్షింతలు ఓట్లుగా మారతాయా?, బీజేపీకి ఓట్లేస్తారా? అని అన్నారు. రాష్ట్రంలో బీజేపీని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, చుక్క రాములు, జూలకంటి రంగారెడ్డి, డిజి నరసింహారావు, జాన్వెస్లీ, పాలడుగు భాస్కర్, టి సాగర్, మల్లు లక్ష్మి, పి ప్రభాకర్ తదితరులు పాల్గన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు
జాబితా రెడీ

14 చోట్ల గెలవాలనే టార్గెట్

టి మీడియా, ఫిబ్రవరి 22,హైదరాబాద్ :

లోక్ సభ ఎన్నికలకు తెలంగాణ కాంగ్రెస్ రెడీ అవుతోంది. తెలంగాణలోని 17 స్థానాలకు 14 చోట్ల గెలవాలనే టార్గెట్ పెట్టుకుంది. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికై కసరత్తు చేస్తోంది. .లోక్ సభ సమరానికి తెలంగాణ కాంగ్రెస్ సిద్ధమవుతోంది. మహబూబ్ నగర్ స్థానం నుంచి చల్లా వంశీ చంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ ప్రకటించేశారు. సీఎం తన సొంత గడ్డ పైనుంచి చేసిన ఈ ప్రకటనతో కాంగ్రెస్ నేతల్లో ఊపు కనిపిస్తోంది. ఇప్పటికే లోక్ సభ టికెట్లు ఆశిస్తున్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించిన కాంగ్రెస్.. ఆ తర్వాతి ప్రక్రియలు అన్నింటినీ పక్కన పెట్టి.. తొలి అభ్యర్థిని ప్రకటించింది. కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం స్క్రీనింగ్ కమిటీ, సెంట్రల్ ఎలక్షన్ కమిటీ భేటీ వంటివి పూర్తి స్థాయిలో కసరత్తు చేయక ముందే మహబూబ్ నగర్ రేసు గుర్రాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలకు గాను 14 చోట్ల గెలవాలనే టార్గెట్ పెట్టుకున్న కాంగ్రెస్.. టికెట్లపై కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఆనవాయితీ ప్రకారం అధిష్టానం నుంచి ప్రకటన వచ్చే వరకు వేచి చూడకుండా.. సందర్భాన్ని బట్టి ఎవరు ఎక్కడి అభ్యర్థులో చెప్పేయాలని భావిస్తున్నారు తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యులు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన తర్వాత అధిష్టానం నుంచి పూర్తి స్వేచ్ఛ తీసుకుని అభ్యర్థులను ప్రకటించేస్తున్నారు.

అభ్యర్థులు వీళ్లే?

చేవెళ్ల- పట్నం సునీతారెడ్డి(వికారాబాద్ జెడ్పీ ఛైర్ పర్సన్), సికింద్రాబాద్- బొంతు రామ్మోహన్ (మాజీ మేయర్)మెదక్- మైనంపల్లి హనుమంతరావు (మాజీ ఎమ్మెల్యే)జహీరాబాద్ - సురేశ్ షెట్కార్ (మాజీ ఎంపీ)నిజామాబాద్ - జీవన్‌రెడ్డి (ఎమ్మెల్సీ)ఆదిలాబాద్ - రేఖా నాయక్ (మాజీ ఎమ్మెల్యే) మహబూబాబాద్ - బలరాం నాయక్(కేంద్ర మాజీ మంత్రి)వరంగల్ - అద్దంకి దయాకర్,దొడ్డపల్లి - వెంకటేశ్ నేత (సిట్టింగ్ ఎంపీ)మల్కాజ్ గిరి - కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి (అల్లు అర్జున్ మామ)ఖమ్మం - పొంగులేటి ప్రసాద్ రెడ్డి లేదా మల్లు నందినిహైదరాబాద్ - సమీర్ ఉల్లా(మైనార్టీ నేత)నాగర్ కర్నూలు - సంపత్ కుమార్ (మాజీ ఎమ్మెల్యే) లేదా మల్లు రవి(కాంగ్రెస్ సీనియర్ నేత)నల్గొండ - రేసులో జానారెడ్డి (మాజీ మంత్రి), పటేల్ రమేశ్ రెడ్డిభువనగిరి - రేసులో కోమటిరెడ్డి సూర్య పవన్ రెడ్డి(డాక్టర్), చామల కిరణ్ కుమార్ రెడ్డికరీంనగర్ - రేసులో ప్రవీణ్ రెడ్డి (మాజీ ఎమ్మెల్యే, రాజేందర్ రావుమహబూబ్ నగర్ - చల్లా వంశీ చంద్ రెడ్డి (లోక్ సభ అభ్యర్థి)

విజయ సంకల్ప బస్ యాత్ర విజయవంతం చేయాలి

టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :

ప్రపంచ దేశాల చరిత్రలోనే భారత దేశాన్ని ఒక విశ్వ గురువు స్థానంలో నిలిపిన మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మన తెలంగాణ లో విజయ సంకల్ప బస్ యాత్ర నిర్వహిస్తుంది ఈ సందర్భంగా తేదీ 24 రెండు 2024 శనివారం సాయంత్రం 5 గంటలకు వనపర్తి పట్టణ నానికి విజయ సంకల్ప బస్సు యాత్ర వస్తుంది ఇట్టి యాత్ర సందర్భంగా వనపర్తిలో బస్ డిపో రోడ్డు లో ఐదు గంటలకు రోడ్ షో నిర్వహిస్తుంది కావున పట్టణ ప్రజలు మహిళలు మరియు శ్రేయోభిలాషులు యువకులు బిజెపి నాయకులు మరియు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు నారాయణదాసు జ్యోతి రమణ, సుమిత్రమ్మ, కల్పన, అశ్విని రాధమ్మ, సరోజ, కవిత మహిళా మోర్చా నాయకురాలు పాల్గొన్నారు.

బిజెపి అభ్యర్థి బంగారు శృతిని గెలిపించాలి

- బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము

టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము ఆధ్వర్యంలో భారతీయ సంకల్ప యాత్ర బస్సు యాత్ర ఆధ్వర్యంలో వనపర్తి రాజు చౌరస్తాలో రోడ్ షో ఉంటుంది. బిజెపి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు తప్పకుండా రావాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి శ్రీశైలం పాల్గొన్నారు. ప్రపంచ దేశాల చరిత్రలోనే భారత దేశాన్ని ఒక విశ్వ గురువు స్థానంలో నిలిపిన మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడోసారి ప్రధాని కావాలని దేశ ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు పార్లమెంటుకు 15 సీట్లు వస్తాయని ప్రజలు గర్వంగా చెబుతున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి బంగారు శృతిని గెలిపించాలని ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి శ్రీశైలం తెలిపారు. మన తెలంగాణ లో విజయ సంకల్ప బస్ యాత్ర నిర్వహిస్తుంది వనపర్తి లోఈ సందర్భంగా తేదీ 24 రెండు 2024 శనివారం సాయంత్రం 5 గంటలకు వనపర్తి పట్టణ నానికి విజయ సంకల్ప బస్సు యాత్ర వస్తుంది ఇట్టి యాత్ర సందర్భంగా వనపర్తిలో బస్ డిపో రోడ్డు లో ఐదు గంటలకు రోడ్ షో నిర్వహిస్తుంది. కావున పట్టణ ప్రజలు మహిళలు, శ్రేయోభిలాషులు, యువకులు, బిజెపి నాయకులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ పట్టణ ఉపాధ్యక్షులు, మోహన్ సాగర్, రాయన్న సాగర్, నారాయణ, రాములు కార్యకర్తలు పాల్గొన్నారు.

బదిలీ పై వెళ్లిన కమీషనర్‌ను ఘనంగా సన్మానించిన శ్రీధర్

టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :

వనపర్తి మున్సిపాలిటీ ఇటీవల బదిలీపై వెళ్లిన కమీషనర్ విక్రమసింహా రెడ్డి నీ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఘనంగా సన్మానించారు. అయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ కాగితల లక్ష్మినారాయణ, బండారు కృష్ణ, సమ్మద్ ఉంగ్లం తిరుమల్, నాగన్న, ప్రేమనాథ్ రెడ్డి, శేఖర్, కోటిశ్వర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, నందిమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ కి ఘన నివాళులు

టీ మీడియా, పెబ్బేరు 22, వనపర్తి బ్యూరో :

పెబ్బేరు పట్టణంలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో శుభాష్ చౌరస్తాలో భారత్ రత్న శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 66 వ వర్ధంతి సందర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎండి ఆఫ్రోజ్ వారు మాట్లాడుతూ భారత దేశ తొలి విద్య శాఖ మంత్రిగా విద్య అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి స్వాతంత్ర సమరయోధులు భారత రత్నగా పేరు పొందిన అబుల్ కలాంని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్, ఉప అధ్యక్షుడు జాకీర్, జనరల్ సెక్రెటరీ అరిఫ్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, అమెర్, ఎంఐఎం నాయకులు సమీర్,ఇర్ఫాన్,హాజీ, ఇమ్రాన్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ, తెలంగాణకు వర్ష సూచన..

టి మీడియా, ఫిబ్రవరి 22,హైదరాబాద్ :

గత కొద్దిరోజులుగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఫిబ్రవరి దాటకముందే భానుడి భగభగలు పెరిగిపోయాయి. దీంతో ఎండవేడిమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ నెలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఫిబ్రవరి 24 నుంచి 26 తేదీల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. ఆ తర్వాత మళ్లీ పొడి వాతావరణమే ఉంటుందని పేర్కొంది. శుక్రవారం కూడా సాధారణ వాతావరణ పరిస్థితులే ఉంటాయని అంచనా వేసింది.ఇక ఏపీలోని ఉత్తర కోస్తా ప్రాంతంలో రేండు రోజుల పాటు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది అమరావతి వాతావరణ కేంద్రం.దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతంలో కూడా రేపు, ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

విజయ సంకల్ప యాత్ర బస్సు యాత్ర పోస్టర్ విడుదల

టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో

: జిల్లా పార్టీ కార్యాలయంలో భారత్ విజయ సంకల్ప యాత్ర బస్సు యాత్ర పోస్టర్ విడుదల కార్యక్రమంలో వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాము అద్వర్యంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి శ్రీశైలం మాట్లాడుతూ భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టడానికి నరేంద్ర మోడీ మూడోసారి గెలుస్తాడు అనే ఆశాభావం తెలియజేసినారు. దాదాపు 400 సీట్లు పైచిలుకు వస్తుందని దేశ ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా జిల్లా బిజెపి బండారు కుమారస్వామి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ప్రవీణ్, రాయన్న సాగర్, బాలరాజు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

టి మీడియా, ఫిబ్రవరి 22,హైదరాబాద్ :

ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి ఇటీవలే కారు ప్రమాదంలో గాయపడి.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను మంత్రి శ్రీధర్ బాబు యశోద హాస్పిటల్‌లో కలిసి పరామర్శించారు. అలాగే వైద్యులతో మాట్లాడి, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, అనుచరులు ధైర్యంగా ఉండాలని మంత్రి కోరారు. ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని, ప్రజా జీవితంలోకి రావాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు.ఎండపల్లి మండలం అంబారిపేట వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో లక్ష్మన్‌తో పాటు కారులో ఉన్న ఇతరులకు స్వల్పగాయాలు అయ్యాయి. గాయపడిన వారిని కరీంనగర్ తరలించి చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే సికింద్రబాద్ లోని యశోద ఆస్పత్రిలో చేరారు.మూడు రోజుల ఎండపల్లి మండలం అంబారిపేట వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో లక్ష్మన్‌తో పాటు కారులో ఉన్న ఇతరులకు స్వల్పగాయాలు అయ్యాయి. గాయపడిన వారిని కరీంనగర్ తరలించి చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే సికింద్రబాద్ లోని యశోద ఆస్పత్రిలో చేరారు.

ఫిలిం ఛాన్స్‌లు ఇప్పిస్తానని షణ్ముక్

ప్రేమ పేరుతో అతని సోదరుడు మోసం

- గంజాయి, మత్తు పద్థాలను పోలీసులు సీజ్
- షణ్ముక్ కేసులో సంచలన విషయాలు

టి మీడియా, ఫిబ్రవరి 22, హైదరాబాద్ :

బిగ్‌బాస్ ఫేమ్, యూట్యూబర్ షణ్ముక్ జస్వంత్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైజాగ్‌కు చెందిన ఓ యువతిని షార్ట్ ఫిలిం ఛాన్స్‌లు ఇప్పిస్తానని షణ్ముక్ మోసం చేస్తే.. ప్రేమ పేరుతో అతని సోదరుడు సంపత్ వాడుకున్నాడు. పదేండ్ల పాటు వాడుకున్న తర్వాత ఇప్పుడు సంపత్ వేరే అమ్మాయితో పెళ్లికి సిద్ధమవ్వడంతో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతన్ని అరెస్టు చేసేందుకు వెళ్లగా.. అనుకోని విధంగా షణ్ముక్ గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఈ క్రమంలో కేసుకు సంబంధించి బాధితురాలు పలు కీలక విషయాలను పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించింది.బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. షార్ట్ ఫిలింస్‌లో ఛాన్స్ ఇప్పిస్తానని షణ్ముక్ జస్వంత్ వైజాగ్‌కు చెందిన ఓ యువతిని మోసం చేశాడు. షణ్ముక్ ద్వారానే తన సోదరుడు సంపత్ వినయ్‌కు పదేండ్ల క్రితం పరిచయమైంది. సదరు యువతిని ప్రేమిస్తున్నానని సంపత్ వినయ్ వెంటబడ్డాడు. మాయమాటలు చెప్పి హోటల్స్, విల్లాలకు తీసుకెళ్లి, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో పెండ్లి చేసుకోమని సంపత్‌ను బలవంతపెట్టగా.. ఒక రింగ్ చేతికి పెట్టి పెళ్లి అయిపోయిందని నమ్మించాడు. సదరు యువతికి బలవంతంగా ఒకసారి గర్భం కూడా తీసేయించాడు. అబార్షన్ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని సంపత్ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఫిర్యాదు చేస్తే.. శారీరకంగా కలిసి ఉన్న ఫొటోలను సోషల్‌మీడియాలో పెడతానని బెదిరించాడు. ఇప్పుడు మంచి సంబంధం రావడంతో వేరే అమ్మాయితో సంపత్ పెళ్లికి ఫిక్సయ్యాడు. ఈ విషయం తెలిసి షాకైన బాధితురాలు సంపత్ వినయ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారితో కలిసి సంపత్ ఫ్లాట్‌కు వెళ్లింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు సంపత్ వినయ్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులు హైదరాబాద్‌లోని నానక్‌రాంగూడలోని షణ్ముక్ నివాసానికి వెళ్లారు. కానీ ఆ సమయానికి షణ్ముక్, సంపత్ గంజాయి తీసుకుంటూ కనిపించారు. అది చూసిన బాధితురాలు ఆ దృశ్యాలను వీడియో తీసింది. కాగా, షణ్ముక్ దగ్గర దొరికిన గంజాయి, మత్తు పద్థాలను పోలీసులు సీజ్ చేశారని ఏసీపీ రమణ గౌడ్ తెలిపారు. సంపత్ వినయ్ మీద చీటింగ్, రేప్ కేసులు నమోదు చేశామని వెల్లడించారు.

16 గ్రాముల గంజాయి దొరకడంతో షణ్ముక్‌ను కూడా అరెస్టు చేసి విచారిస్తున్నామని చెప్పారు. షణ్ముక్ దగ్గర గంజాయితో పాటు డ్రగ్స్ పిల్స్ కూడా ఉన్నాయని బాధితురాలు సంచలన ఆరోపణలు చేసింది. డ్రగ్స్‌కు సంబంధించి తన దగ్గర వీడియో ప్రూఫ్‌లు కూడా ఉన్నాయని పేర్కొంది. తమను చూడగానే కిందకు వెళ్లిపోమని షణ్ముక్ బలవంతపెట్టాడని తెలిపింది. జావెద్ అనే కానిస్టేబుల్ కూడా షణ్ముక్‌కు సహకరించేందుకు ప్రయత్నించాడని బాధితురాలు తెలిపింది. తనను కాంప్రమైజ్ అవ్వమని కానిస్టేబుల్ జావెద్ ఒత్తిడి తీసుకొచ్చాడని పేర్కొంది. తనకు న్యాయం జరగాలని, తన ప్రాణాలకు ముప్పు ఉందని చెప్పింది.

ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన మాజీ మంత్రి

టి మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :

మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లనరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తో పాటు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ధమోదర రాజనర్సింహని మర్యాద పూర్వకంగా కలిసిన వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్ , వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు రోహిత్ , యువజన కాంగ్రెస్ నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడే పెద్దపల్లిలో మెజీషియన్స్ డే వేడుకలు

టి మీడియా, ఫిబ్రవరి 22, పెద్దపల్లి :

ప్రపంచ ప్రఖ్యాత భారతీయ ఇంద్రజాలికులు, పద్మశ్రీ పిసి సర్కార్(సీనియర్) జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రతియేటా ఒకచోట ఫిబ్రవరి 23న ఇంద్రజాలికుల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మేజిక్ రాజా,అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యస్.మల్లేశం, యతిరాజ్ కాస ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఈ సంవత్సరం పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ సౌజన్యంతో జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో వేడుకలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. పలువురి ఇంద్రజాల ప్రదర్శనలతోపాటు సీనియర్ మెజీషియన్లకు సత్కారం చేయనున్నట్లు తెలిపారు.ఈ వేడుకలలో వరంగల్ జిల్లాకు చెందిన మెజీషియన్లు కూడా పలువురు హాజరుకానున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఇంద్రజాలికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

చిన్నపిల్లల అపహరణ కథ సుఖాంతం

తప్పుడు ప్రచారాలు తప్పుడు వదంతాలకు స్వస్తి పలకండి

- విలేకరుల సమావేశంలో సిఐ వెల్లడి

టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజుల నుంచి చిన్నపిల్లలను ఆపరించకపోతున్నారని వస్తున్న వదంతాలు, తప్పుడు ప్రచారాన్ని వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, వనపర్తి టౌన్ ఎస్ఐ, జయన్న నమ్మవద్దని తెలిపారు. తప్పిపోయిన అమ్మాయిలు మంత్రాలయంలో పట్టుకున్నట్లు తెలిపారు, గురువారం వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐ నాగభూషణం, టౌన్ ఎస్సై జయన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొంతకాలం నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలో చిన్నపిల్లలను అపహరించకపోయే ముఠా గ్యాంగ్ పట్టణంలో తిరుగుతుందని కొంతమంది తెలిసి తెలవక అవగాహన లేక సోషల్ మీడియాలో తప్పుడు ప్రకటనలు తప్పుడు ప్రచారాన్ని చేయడం వల్ల ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని వనపర్తి జిల్లాలో ఎస్పీ, తోపాటు డిఎస్పి, పోలీసులు ఎప్పటికప్పుడు శాంతి భద్రతతో పాటు దొంగతనాలు దోపిడీలు అరాచకాలు, అక్రమాలు, మహిళలపై వేధింపులు, వంటి అనేక సంఘటనల పైన ఎప్పటికప్పుడు నిఘా విభాగాన్ని ఏర్పాటు చేస్తూ శాంతి భద్రతలను కాపాడుతున్నామని, సీఐ నాగభూషణం, ఎస్సై జయన్న తెలిపారు, వనపర్తి పట్టణానికి చెందిన పాత బజార్ చెందిన పావని 12 సంవత్సరాలు, పాత కోటకు చెందిన మౌనిక 12 సంవత్సరాల వయసుగల ఇద్దరు బాలికలు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నారని, ఈ సందర్భంలో గతంలో మంత్రాలయం పోయిన అనుభవం కలిగిన పావని చాలా స్నేహితురాలైన మౌనికను వెంటబెట్టుకొని మంత్రాలయానికి వెళ్లిందని దర్శనం కోసం వెళ్లినట్లు తెలిపారు, అంత లోపలే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా వెళ్లిన ఇద్దరు బాలికలు పైన తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం పైన కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న సందర్భంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితమూర్తి వెంటనే రంగంలోకి దిగి ఎస్పీ ఆదేశాల మేరకు గోపాల్పేట ఎస్సై హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, పాన్గల్ ఎస్సై వేణు, తో కూడిన ప్రత్యేక టీములుగా ఏర్పాటు చేసి గాలింపు ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు. తప్పిపోయిన బాలికల విషయం పైన వనపర్తి టౌన్ ఎస్ఐ జయన తో పాటు సీఐ నాగభూషణం ఒక పత్రిక విడుదల చేశారు. ఈ విషయాన్ని చూసిన, పరిశీలించిన మంత్రాలయం పోలీసులు వనపర్తి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు సిఐ తెలిపారు. వెంటనే పోలీసు బలగాలను ప్రత్యేక టీం లను పంపించి అక్కడ ఉన్న ఇద్దరు బాలికలను వనపర్తికి తరలించినట్లు వాళ్లు పేర్కొన్నారు. వనపర్తి జిల్లాల్లో చిన్నారుల అపహరణ , కానీ కిడ్నాప్లు కానీ జరగలేదని పేర్కొన్నారు, జీవనోపాధికి వచ్చిన కొంత మంది మహిళలను పాతకోట, పాత బజార్ ప్రాంతాల్లో తెలిసి తెలవక పట్టుకోవడం కొట్టడం సోషల్ మీడియాలో వైరల్ చేయడం వల్ల ఈ విషయం అతిసార వ్యాధి లాగా ప్రబలి పోయిందని ఇలాంటి సంఘటనలు ఎప్పుడు చేయరాదని పోలీసులు ఎప్పటికీ సహించరని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, ఎస్సై జయన్న హెచ్చరించారు. పూర్తి విషయం తెలుసుకున్న తర్వాతనే పూర్తి ఆధారాలతో సహా సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని ప్రజలకు సోషల్ మీడియా యూజర్లకు పిలుపునిచ్చారు. అనవసరమైన విషయాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని చట్టాలను చేతులకు తీసుకొని శాంతిని భద్రతలకు విఘాతం కల్పిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఒక చిన్న విషయం అయినప్పటికీ ఇది రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం లేపుతుందని ప్రతి తల్లిదండ్రి కూడా తన పిల్లలను బయటకు పంపకుండా భయభ్రాంతులకు గురవుతున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ వనపర్తి జిల్లాల్లో ఇటీవల చిన్నారుల కిడ్నాప్లు అపహరణ, ముఠా గ్యాంగులు సంచరిస్తున్న విషయాన్ని తీవ్రంగా ఖండించారు. జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి ఆదేశాల మేరకు పోలీసులు పైచేయి సాధించినట్లు జిల్లా ఎస్పీ తో పాటు డి.ఎస్.పి, సర్కిల్ ఇన్స్పెక్టర్, పట్టణ ఎస్సైని అభినందించారు.

అండుగంటిన భూగర్భ జలాలు

- ఆందోళనలో రైతన్నలు

టి మీడియా, ఫిబ్రవరి 22, దుబ్బాక :

సాగు నీరందక నెర్రెలు వారుతున్నాయి పొలాలు. బోరుబావులపై ఆధారపడి వరి సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వేసవి ప్రారంభం కాక ముందే ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు అన్ని అండుగంటి పోతున్నాయి. దీంతో వరి పంట వేసిన రైతులు సాగు నీరు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఇంకా వేసవి మొదలు కాక ముందే ఎండలు క్రమ క్రమంగా ముదురుతున్నాయి. ముఖ్యంగా సిద్దిపేట జిల్లాలోని మెట్ట ప్రాంతాలైన హుస్నాబాద్ డివిజన్‌లోని అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాలతో పాటు దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని భూగర్భ జలాలు చాలా అడుగంటుతున్నాయి. ఎక్కువ శాతం బోరుబావుల కింద పంటలను సాగు చేయగా, సరిగ్గా నీరందించలేకపోవడంతో వరి చేలు ఎండుముఖం పడుతున్నాయి. ఆరుగాలం శ్రమంతా వృథా అవ్వడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి పంట పండించడం కష్టమే అని అంటున్నారు రైతన్నలు. వర్షాకాలం సీజన్‌లో భారీ వర్షాలతో చెరువులు, కుంటలు నిండి పొంగిపొర్లాయి. అతివృష్టితో కొన్ని ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లి చేతికి రాకుండా నేలపాలైంది. అయితే ఆ వర్షాలకు వివిధ గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలు జలకళను సంతరించుకోవడంతో రైతులు యాసంగి పంటలపై ఆశలు పెంచుకున్నారు. వరి సాగు వైపు మొగ్గు చూపారు.అయితే ఫిబ్రవరి మొదటివారం నుంచే ఎండలు తీవ్రరూపం దాల్చడంతో వ్యవసాయ బావుల్లో నీరు అడుగంటి పోతున్నాయి. బోర్లు నీరు ఇంకిపోతున్నయి. దీంతో వరికి సరిపడా నీరందించలేక రైతులు అల్లాడుతున్నారు. పంటను దక్కించుకోవాలన్న తపనతో కొందరు వ్యవసాయ బావుల్లో పూడికతీతను చేపట్టారు. మరికొందరు అప్పు చేసి బోర్లు వేయిస్తున్నారు. అయినా చుక్కనీరు పడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చేసేదేమీ లేక నెర్రెలువారిన చేనులో పశువులను మేపుతున్నారు కొంతమంది రైతులు. నీరు లేక చాలా చోట్ల పొట్ట దశలో మాడిపోతున్నాయి వరి పంటలు. హుస్నాబాద్ డివిజన్‌లో సాగుకు యోగ్యంగా లక్షా 40 వేల ఎకరాల భూములు ఉన్నాయి. ఖరీఫ్ సీజన్?లో దాదాపు లక్ష ఎకరాల్లో పంటలను సాగుచేశారు.యాసంగిలో మాత్రం 69 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. ఇందులో వ్యవసాయ బావులు, బోరుబావుల కింద దాదాపు 54 వేల ఎకరాల్లో వరి పంటను సాగుచేసినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. మెట్ట ప్రాంతంలో సాగుకు నీరందకపోవడంతో పొట్టదశకు చేరిన వరి ఎండలకు మాడిపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. బావుల్లో ఉన్న నీటిని చూసి ఉన్న ఎకర ముప్పది గుంటలలో వరిని సాగు చేసాము అని.. నాట్లు వేసి 40 రోజులు కాలేదు అని, అప్పుడే బావుల్లో నీళ్లు అడుగంటి పోయాయి. వేసిన పంటను దక్కించుకోవడం కోసం బావిలో పూడిక తీపించి స్పింక్లర్ పైపులు తెచ్చి మడిమడికి వేసి నీటిని పారిస్తున్నారు. ఫిబ్రవరిలోనే నీటి గండం మొదలైందని. ఇంకా కనీసం 30 రోజులైనా గడిస్తే పంట చేతికి వస్తుందన్న ఆశ తప్ప వేరే ఆధారం లేదని, గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు అందించి ఆదుకోవాలని కోరుతున్నారు రైతులు. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయి. సాగునీటి కోసం వ్యవసాయ భూమిలో నాలుగు బోర్లు వేస్తే చుక్కనీరు కూడ పడడంలేదు. వేసిన రెండెకరాలు పూర్తిగా ఎండిపోతున్నాయి అని సాగునీటి కోసం ప్రభుత్వం ఏదైనా సహాయం చేసి ఆదుకోవాలని కోరుతున్నారు రైతులు.

బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటాం

- గుడిసె వాసులకు మంత్రి పొన్నం భరోసా

టి మీడియా, ఫిబ్రవరి 22,కరీంనగర్:

అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. కరీంనగర్ ఆదర్శనగర్‌లో మంగళవారం అగ్ని ప్రమాదంలో దాదాపు 21 పూరి గుడిసెలు దగ్ధమైన విషయం విదితమే. బుధవారం ఉదయం ఘటన స్థలాన్ని మంత్రి పరిశీలించారు. బాధితులతో మాట్లాడారు. వారికి శాశ్వత గృహవసతి కల్పిస్తామని చెప్పారు. రాజీవ్ స్వగృహతో పాటు వేరేచోట వారు నివాసం ఉండేలా చూస్తామని తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా నియోజకవర్గానికి 3500 నుంచి 4000 ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటు న్నామని, ఇందులో అగ్ని ప్రమాద బాధితులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. పూరి గుడిసెలతో పాటు ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. జిల్లాలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి త్వరలో జిల్లాలో పర్యటించనున్నారని, ఈ మేరకు అన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. మంత్రి వెంట కరీంనగర్ ఆర్డీవో కె.మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసు, స్థానిక కార్పొరేటర్ మేచినేని అశోక్‌రావు, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, అధికారులు ఉన్నారు.

ఖతార్‌పై అవిశ్వాసతీర్మానం ప్రవేశపెట్టిన కాంగ్రెస్

టీ మీడియా, ఫిబ్రవరి 22, చండీగఢ్ :

భారత్ అభివృద్ధి దేశంగా మారాలంటే మోడీ గెలవాలి

మహిళా మోర్చ అధ్యక్షురాలు వారణాసి కల్పన

టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలోని బిజెపి పార్టీ ఆఫీసులో మహిళా మోర్చ అధ్యక్షురాలు వారణాసి కల్పన ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర గురించి మహిళా మోర్చా నాయకురాళ్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యచరణ ప్రణాళికను రూపొందించటం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు జ్యోతి రమణ అధ్యక్షురాలు కల్పన మాట్లాడుతూ 2014 నుంచి నరేంద్ర మోడీ మహిళల సంక్షేమం కోసం దేశ సంక్షేమం కోసం ఎన్నో పథకాలను రూపొందించటం జరిగిందని 370 రద్దు, త్రిబుల్ తలాక్ రద్దు సుకన్య సమృద్ధి యోజన, ముద్ర లోన్స్ ,మరుగుదొడ్ల నిర్మాణం ,రోడ్లు ,మెట్రో రైలు మరియు కొన్ని దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న కళ రామ మందిరం నిర్మాణం ఎన్నో కార్యక్రమాలను చేపడుతూ భారతదేశాన్ని వికాసిత్ భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావాలని అందుకోసమే విజయ సంకల్ప యాత్ర జరుగుతుందని ఈ యాత్ర ఈనెల 24వ తేదీ రోజు వనపర్తి జిల్లాకు వస్తుంది. కాబట్టి యాత్రను విజయవంతం చేయాలని విజయ సంకల్ప యాత్రలో మోడీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని అందుకు అందరం కృషి చేయాలనీ వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు మాజీ కౌన్సిలర్ జ్యోతిరమణా, ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, ప్రధాన కార్యదర్శిలు అశ్విని రాధ, కవిత, కార్యదర్శి సరోజ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందజేత

టీ మీడియా, ఫిబ్రవరి 22, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలోని మల్లికార్జున్ నగర్ లో షాట్ సర్క్యూట్ వలన నిరుపేద కుటుంబం అయినా గుడిసె కొమరయ్య ఇల్లు పూర్తిగా దగ్ధం కావడం వలన గురువారం ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను పరమర్శించినా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 5000 రూపాయలను ఆర్థిక సహాయంతో పాటు 5000 రూపాల నిత్యావసర సరుకులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టిపిసిసి కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ జంగం కళ, ఏర్రం విద్యాసాగర్, సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్ , కౌన్సిలర్స్ పొలం సత్యం , బింగి శివకిరణ్,ఎర్రబెల్లి రాజేష్, కట్లా రమేష్, నాయకులు, ఒడ్నాల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్,బత్తుల వేణు,అర్నే సతీష్,పోగుల లచ్చయ్య, అలుక పున్న%శీ%మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దూకుడు పెంచిన కమలనాథులు..

పల్లె పల్లెలో విజయ సంకల్ప యాత్రలు

టి మీడియా, ఫిబ్రవరి 22,హైదరాబాద్ :

తెలంగాణలో రోజురోజుకు లోక్‌సభ ఎన్నికల పోరు వేడి పెరుగుతోంది. టార్గెట్ 370 అని మోదీ అంటుంటే.. వై నాట్ 17 అంటున్నారు తెలంగాణ నేతలు. అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు నిరాశపరిచినా.. పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలిచేలా కసరత్తు చేస్తున్నారు కమలనాథులు. ఈ క్రమంలో తెలంగాణ వ్యాప్తంగా విజయ సంకల్ప యాత్రలకు శ్రీకారం చుట్టారు.పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప యాత్రను ప్రారంభించింది. ఇందులో భాగంగా మునుగోడు నియోజకవర్గంలో విజయసంకల్పయాత్ర గ్రాండ్‌గా ప్రారంభించారు బీజేపీ నేతలు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో 15 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు బీజేపీ నేతలు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన విజయ సంకల్ప యాత్రలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు.రాజకీయ విమర్శలు లేకుండా ఎంతో భిన్నంగా తెలంగాణ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ విజయసంకల్ప సభ సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు ఉండదని తేల్చి చెబుతున్న తెలంగాణ బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ గెలవడం వల్ల ఎలాంటి లాభం ఉండదని అంటున్నారు. కేంద్రంలో మోదీ సర్కార్ దేశ ప్రజలకు అందిస్తున్న పథకాలను వివరిస్తున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ, ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన, జల్ జీవన్ మిషన్, %వీ% కిసాన్, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల, ప్రధాన మంత్రి కిసాన్ ఎనర్జీ సెక్యూరిటీ వంటి అనేక కేంద్ర పథకాలను తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకే పట్టం కట్టాలని నేతలు కోరారు.

మేడారం జాతరను జాతీయ పండుగగా నిర్వహించలేం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

టి మీడియా, ఫిబ్రవరి 22,ములుగు :

మేడారం మహా జాతర సందర్భంగా సమ్మక్క, సారలమ్మలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వనదేవతలను దర్శించుకున్నారు. తల్లులకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పాడి పంటలతో దేశం అంత సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నాని తెలిపారు.అలాగే ములుగులో గిరిజన వర్సిటీతాత్కాలిక క్యాంపస్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్ కేంద్రీయ వర్సిటీ ఆధ్వర్యంలో గిరిజన వర్సిటీ పని చేస్తుందని తెలిపారు. మేడారం జాతరను జాతీయ పండుగగా నిర్వహించాలని చాలా మంది అడుగుతున్నారు. జాతీయ పండుగ విధానం అనేది ఎక్కడా లేదన్నారు. మేడారానికి అంతర్జాతీయ గుర్తింపు కోసం రాబోయే రోజుల్లో ప్రయత్నిస్తామన్నారు.

తుమ్మలని కలిసిన ధన్రాజ్

టి మీడియా, ఫిబ్రవరి 22,ఖమ్మం :

రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత, జోలి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావుని స్థానిక ఖమ్మం మంత్రి కార్యాలయంలో నూతనంగా విజయ డెయిరీ ఉపసంచాలకులు జి.ధన్రాజ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంత్రి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు , విలేకరులు కావలెను.
విలేకరులు కావలెను.
Regd. No. 100/20
MEDIA
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి
8500515365, 7382990365, 8919710365

ఆర్ఆర్ఆర్ ఒక సూపర్ గేమ్ ఛేంజర్..

మంత్రి కోమటిరెడ్డి

టి మీడియా, ఫిబ్రవరి 22,నల్గొండ :

బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.700 కోట్ల రూపాయలు మంజూరీ చేసిన కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. బైపాస్ నిర్మాణం వల్ల నల్గొండ పట్టణం అద్భుతంగా అభివృద్ధిని సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజలకు ప్రమాదాలు, ట్రాఫిక్ వంటి ఇబ్బందులు తొలిగిపోతాయని మంత్రి తెలియజేశారు. ఆనాడు వై.యస్. రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్ కు గేమ్ ఛేంజర్ గా ఔటర్ రింగ్ రోడ్డును తీసుకువచ్చారని.. దాంతో హైదారాబాద్ లో ఎయిర్ పోర్ట్, సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీ, ఫార్మా ఇండస్ట్రీలు అభివృద్ధి చెందాయని.. తాము రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించి హైదరాబాద్ కు సూపర్ గేమ్ ఛేంజర్ గా మారుస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన జాతీయ రహదారుల గురించి ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి విన్నవించడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలియజేశారు. అడిగిన 16 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలనే వినతిపై నితిన్ గడ్కరి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రగతిని మార్చే ఈ 16 జాతీయ రహదారుల గురించి దాదాపు గంటన్నరపాటు చర్చించి రాష్ట్ర అవసరాలను వివరించామని తెలిపారు. అందుకు వారు స్పందించి తక్షణం అనుమతులు మంజూరీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇవే కాకుండా సిఆర్ఐఎఫ్ కింద మరో రూ.855 కోట్ల రూపాయలను మంజూరీ అయ్యేలా ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు.దేశంలో లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికి కేసీఆర్ ప్రభుత్వం కేంద్రంతో పేచీలు పెట్టుకొని జాతీయ రహదారులు రాకుండా చేసిందని.. కానీ నితిన్ గడ్కరీతో మాట్లాడినప్పుడు వారు చాలా సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. తాను ప్రతిపక్ష ఎంపీగా ఉన్నప్పటికి ఆనాడు గడ్కరీ.. ఎల్బీనగర్-మల్కాపూర్ రహదారికి ఆరు వందల కోట్లు, గౌరెల్లి భద్రచాలానికి మూడు వందల కోట్లు మంజూరీ చేశారని.. ప్రజల అవసరాల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రతిపక్షం, అధికారపక్షం అనేతేడా లేకుండా ఫలితం వస్తుందని ఆయన చెప్పారు. ఇప్పుడు ఆ పనులు నడుస్తున్నాయని వివరించారు. ఈ 16 రహదారులను వెంటనే మంజూరీ చేస్తామని తెలిపినట్లు మంత్రి వివరించారు.

గొర్రెల పంపిణీ స్కామ్...

నలుగురు ఉద్యోగులు అరెస్టు

టి మీడియా, ఫిబ్రవరి 22,హైదరాబాద్ :

తెలంగాణలో గొర్రెల పంపిణీ పథకం స్కాంలో నలుగురిని అరెస్ట్ చేసింది ఏసీబీ. ప్రైవేట్ వ్యక్తులతో కలిసి వీరు కోట్ల రూపాయలు దారి మళ్లించినట్లు గుర్తించింది ఏసీబీ. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాలు జరిగినట్టు గుర్తించింది తెలంగాణలో ఇటీవలే కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఏసీబీ నలుగురిని అరెస్ట్ చేసింది. అరెస్టైన వారిలో కామారెడ్డి ఏరియా వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ ధర్మపురి రవి, మరో అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిత్య కేశవ సాయి, రంగారెడ్డి జిల్లా గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ రఘుపతి రెడ్డి, అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ గణేష్ ఉన్నారు. ప్రైవేట్ వ్యక్తులతో వీరంతా చేతులు కలిపి.. 2కోట్ల 10 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్టు ఏసీబీ గుర్తించింది.గత ప్రభుత్వం 2017లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించి 4.25 లక్షల మంది గొల్ల, కురుమలకు యూనిట్లు పంపిణీ చేసింది. లబ్ధిదారుల వాటాధనం పోగా ఇప్పటివరకు రూ.3,386 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం ఖర్చు చేసింది. అయితే ఇతర రాష్ట్రాల్లో గొర్రెల ఎంపిక, రవాణా, లబ్ధిదారులకు అప్పగింతలో భారీగా అక్రమాలు జరిగాయి. ఈ నేపథ్యంలోనే 2017-18లో వెటర్నరీ శాఖకు చెందిన 40 మంది అధికారులపై కేసులు నమోదు చేశారు. నామమాత్రంగా చర్యలు తీసుకున్నారు. కొందరిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. నిధులు రికవరీ, శాఖాపరమైన చర్యలు తీసుకోలేదు. 2017 నుంచి 2020 వరకు మూడేళ్ల వ్యవధిలోనే 3.67 లక్షల యూనిట్ల గొర్రెల పంపిణీ జరిగింది.అక్రమాలన్నీ మొదటి విడతలోనే జరిగినట్లు ఫిర్యాదులున్నాయి. 2 కోట్ల రూపాయలకు పైగా నిధులు దారి మళ్లినట్లు అధికారులు గుర్తించారు. ఏపీలో గొర్రెలు విక్రయించిన యజమానులకు కాకుండా బోగస్ ఖాతాలకు నిధులు మళ్లించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. సంగారెడ్డి, మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అక్రమాలు జరిగినట్లు కాగ్ విచారణలో తేలింది.

చెడ్డ పేరు తెచ్చే కుట్రలు చేస్తే ఇంటికే

విద్యుత్ శాఖ సిబ్బందికి సీఎం రేవంత్ వార్నింగ్!

టి మీడియా, ఫిబ్రవరి 22,హైదరాబాద్ :

రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరఫున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందన్నారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తు శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు.ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్తు శాఖ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు.సచివాలయంలో గృహజ్యోతి, రూ.500కే సిలిండర్ పథకాలపై సమీక్షకు ముందు ముఖ్యమంత్రి విద్యుత్ కోతలపై సాగుతున్న ప్రచారంపై అధికారులను ప్రశ్నించారు. గతేడాదితో పోల్చితే గత రెండు నెలల్లో విద్యుత్ సరఫరా ఎక్కువగా చేసినట్లు ట్రాన్స్ కో జెన్? కో సీఎండీ రిజ్వీ సమాధానమిచ్చారు. ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్ స్టేషన్ల పరిధిలో కొంత సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. దానికి కారణాలు ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సబ్ స్టేషన్లలో లోడ్ హెచ్చుతగ్గులను డీఈలు సరి చూసుకుంటూ ఉండాలని, అలా చూసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలియజేశారు.

24న కలెక్టర్లతో

వీడియో కాన్ఫరెన్స్‌సమావేశం

ధరణి సమస్యలు ఎజెండా

టీ మీడియా, ఫిబ్రవరి 22, హైదరాబాద్

ధరణి కమిటీ ఈ నెల 24న కలెక్టర్లతో సమావేశం నిర్వహించనుంది. ఇందు కోసం ఆరు ప్రధాన అజెండాలు సిద్ధం చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేస్తామని అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అందులో భాగంగానే ధరణి సమస్యల పరిష్కారానికి ఏర్పాటైన కమిటీ మరో కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ నెల 24న ఉదయం పది గంటలకు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనుంది. ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులు, పెండింగ్‌కు గల కారణాలు, వాటి పరిష్కారానికి చర్యల గురించి చర్చిస్తారు. నిషేధిత ఆస్తులకు సంబంధించిన సమస్యలు, సెక్షన్ 22 %లూ% జాబితాపై చర్చిస్తారు. జాబితాను సరిదిద్దడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది. తాత్కాలిక ల్యాండ్ ట్రిబ్యునల్స్ ద్వారా పరిష్కరించబడిన కేసులు %--% అనుభవాలు, ముందుకు వెళ్లే మార్గాలను సమావేశంలో చర్చిస్తారు. సాదాబైనామా దరఖాస్తుల స్థితిని పరిశీలిస్తారు. %క్ష్మూక్ష్మరూప్ఘుతీ% మిస్ మ్యాచ్‌కు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేస్తారు.ఆర్ ఓ ఆర్ చట్టం , వివిధ స్థాయిలలోని రెవెన్యూ అధికారుల పనితీరు, వివిధ అధికారుల మధ్య ముఖ్యంగా తహశీల్దార్, %క్ష్మణఉ, జీజ% అధికారాల పంపిణీలో మార్పుల గురించి చర్చిస్తారు. భూమి రిజిస్ట్రేషన్లలో సమస్యల పరిష్కారానికి మార్గాలు అన్వేషిస్తారు. ఇనామ్, జాగీర్ సహా ఇతర చట్టాల కింద భూ వివాదాలు, సమస్యలు, కేసులు, పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించే మార్గాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చిస్తారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూ సమస్యలపై ఫోకస్ చేస్తారు. రెవెన్యూ- అటవీ వివాదాలపై చర్చిస్తారు. ఎండోమెంట్, వక్ఫ్ భూముల సమస్యలపై దృష్టి సారిస్తారు. మెరుగైన భూపరిపాలన కోసం రెవెన్యూ పరిపాలనలో మార్పులపై కూడా కలెక్టర్లతో చర్చించే అవకాశం ఉంది. తెలంగాణలో భూ సమస్యలను పరిష్కరించాలంటే ధరణి సాఫ్ట్‌వేర్‌ను మార్చితే సరిపోదని, చట్టాలను కూడా మార్చాల్సి ఉంటుందని ధరణిపై నియమించిన కమిటీ గతంలో అభిప్రాయపడింది. ధరణి సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి మాడ్యూల్స్ ఎలా పనిచేస్తున్నాయో కమిటీ తెలుసుకుంది. దరఖాస్తు నుంచి పరిష్కారం వరకు ఏయే దశల్లో సాఫ్ట్‌వేర్ ఎలా పనిచేస్తోందో కమిటీ గత సమావేశాల్లో తెలుసుకుంది. బాధ్యతలన్నీ కలెక్టర్లకు అప్పగించడం వల్ల వస్తున్న సమస్యలు, క్షేత్రస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో కలుగుతున్న ఇబ్బందులు, చట్టపరంగా చేయాల్సిన మార్పులపై కమిటీ త్వరలో నిర్ణయం తీసుకోనుందని సమాచారం.

Regd. No. 100/20
MEDIA
టీ-మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్
కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ నిబంధనలు ప్రకారం మీడియా (యూట్యూబ్‌లు, వెబ్‌సైట్‌లు, ఈ పేపర్స్ తదితర) గుర్తింపు కోసం చట్టపరమైన ఇబ్బంది లేకుండా అవసరం అయిన సర్టిఫికేట్లు దరఖాస్తులు ప్రాసెసింగ్ చేయబడును.
టీ- మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్ : 8500515365